www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 11 డిసెంబర్ 2022

5

తూర్పుగోదావరి

15న పొట్టి శ్రీరాములు వర్ధంతి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

డిసెంబర్ 15న అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు, రెవెన్యూ, మండల స్థాయి అధికారులు తగిన రీతిన గురువారం అమరజీవి వర్ధంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని కలెక్టర్ స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తగిన పద్ధతిలో వర్ధంతి రోజున తగిన రీతిన నివాళులు అర్పించే ఏర్పాట్లు చేపట్టాలన్నారు. పోలీసు అధికారులు, ఆర్‌డిఒలు, స్కూల్స్, ఇంటర్మీడియట్ కళాశాల విద్యాధికారులు, మున్సిపల్ తదితర అధికారులు వారి సంస్థలు, కార్యాలయాల్లో వర్ధంతి నిర్వహించాలని ఆదేశించారు.

వేధింపులు, ఒత్తిళ్లపై ఆశాల ధర్నాలు

ఆశాల వర్కర్లపై వేధింపులు అరికట్టాలని, వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, డిమాండ్లు నెరవేర్చాలని శనివారం పలుచోట్ల ఆందోళనలు చేపట్టారు.

ప్రజాశక్తి- యంత్రాంగం

రాజమహేంద్రవరం ఆశా కార్యకర్తల ఆలిండియా ఫెడరేషన్ పిలుపు మేరకు డిసెంబర్ 10న కోర్కెల దినం సందర్భంగా రాజమహేంద్రవరంలోని కోటిపల్లి బస్టాండ్ వద్ద తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నా ఉద్దేశించి ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.రాజులోవ, జిల్లా కోశాధికారి ఎం.వెంకటలక్ష్మి, నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం.హవీలా, ఎం.దుర్గ మాట్లాడారు. ఆశా వర్కర్ల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, పదో తారీకు వచ్చినా నేటికీ ఆశా వర్కర్లకు వేతనాలు ఇవ్వలేదని, వేతనాలు లేకుండా చిరుద్యోగులు ఎలా జీవించాలని ప్రశ్నించారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఆశా వర్కర్లను రెగ్యులర్ చేసి చట్టపరమైన సౌకర్యాలు కల్పించాలని, కోవిడ్ డ్యూటీలో మరణించిన ఆశా వర్కర్లకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అర్హులైన ఆశాలకు ఎఎన్‌ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, నాణ్యమైన సెల్‌ఫోన్లు ఇవ్వాలని, సంబంధం లేని పనులు చేయించరాదని, రాజకీయ అధికార వేధింపులు అరికట్టాలని, వేతనం మొత్తం రెండు దఫాలుగా కాకుండా ఒకేసారి ఇవ్వాలని, ఫేస్ రీడింగ్ అటెండెన్స్ ఆపాలని, సచివాలయాలకు అనుసంధానం ఆలోచన విరమించుకోవాలని, ఆశాలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, లేబర్ కోడ్లు రద్దు చేయాలని, మెడికల్ లీవు, మెటర్నిటీ లీవు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం యూనియన్ నాయకులు సునీత, పి.దుర్గ, లక్ష్మీ దుర్గ, రేఖ, రమణమ్మ, అనూష, పి.జీవరత్నం, నాగమణి, రత్నం, దొమ్మేటి సత్యవతి, అరుణ, నాగదేవి, తదితరులు పాల్గొన్నారు. **నిడదవోలులోని** తహశీల్దారు ర్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ సోమేశ్వరరావుకు వినతిపత్రం అందించారు. ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు జువ్వల రాంబాబు మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇచ్చి రెగ్యులర్ చెయ్యాలని డిమాండ్ చేశారు 15 ఏళ్లుగా ఆశా వర్కర్లు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పేద మధ్య తరగతి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించటంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో వర్కర్స్ తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను వారి, ఆరోగ్యాలను కాపాడుతూ కోవిడ్ వారియర్స్‌గా గ్లోబల్ హెల్త్ పురస్కారం అందుకున్నారని చెప్పారు. ప్రభుత్వాలు గౌరవ వేతనం, పారితోషికాల పేరుతో వర్కర్లతో 24 గంటలూ పని చేయిస్తున్నారని విమర్శించారు. యూనియన్ నాయకులు హేమలత మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, చిన్నారి, దుర్గ దేవి, మంగారాజు, మధుబాల, పద్మ, సర్వేశ్వరి, సత్యవతి, విజయ తదితరులు పాల్గొన్నారు. **సీతానగరం** తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.లక్ష్మి, ఐ.వెంకటలక్ష్మి, జి.లలిత, జెసిహెచ్.దేవి, ఎం.జ్యోతికుమారి పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో..

నిడదవోలులో..

సీతానగరంలో..

సిపిఎస్ రద్దు కోసం యుటిఎఫ్ 5కె వాక్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యుటిఎఫ్ ఆధ్వర్యాన శనివారం 5కె వాక్ నిర్వహించారు. కంబాల చెరువు సెంటర్ నుంచి పుష్కర్‌ఘాట్ వరకూ వాక్ నిర్వహించారు. అనంతరం మానవహారాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఎల్‌సి షేక్ సాబ్జి మాట్లాడుతూ జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి చిన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా సిపిఎస్‌ను రద్దు చేశారని, ఇటీవల రాజస్థాన్ పంజాబ్ వంటి రాష్ట్రాల్లో కూడా సిపిఎస్‌ను రద్దు చేయగా మన రాష్ట్రంలో మాత్రం ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా సిపిఎస్‌ను రద్దు చేయకపోతే మరిన్ని ఐక్య ఉద్యమాలు నిర్మించి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సిపిఎస్ పెన్షన్లు ప్రభుత్వం సామాన్య ప్రజలకు ఇచ్చే సామాజిక పెన్షన్ల కన్నా తక్కువగా ఉండడం దారుణం అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు కూడా గుర్తించాలని ఆయన కోరారు. ప్రభుత్వం తక్షణ స్పందించి సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ సిపిఎస్ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, తక్షణం సిపిఎస్‌ను రద్దు చేసి ఉద్యోగ ఉపాధ్యాయుల విశ్రాంత జీవితానికి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఆయన హామీ ఇంతవరకు నిలబెట్టుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం ప్రతిపాదించిన జిపిఎస్ విధానం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని, కనుక ఆ ప్రతిపాదన విరమించి తక్షణం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణ కుమారి మాట్లాడుతూ కొత్త పెన్షన్ విధానం మార్కెట్ ఒడిదుడుకులకు లోనై నిర్దిష్టమైన పెన్షన్ రాకపోవడం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం సుమారు పది నెలలుగా సిపిఎస్ అమౌంట్‌కు మ్యాచింగ్ గ్రాంట్లు కూడా వేయకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇటువంటి విధానాలు అవలంబిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల విశ్రాంత జీవితం అంధకారం అవుతుందని, కావున ప్రభుత్వం పునరాలోచన చేసి సిపిఎస్‌ను రద్దు చేయాలని పేర్కొన్నారు. సిపిఎస్ కన్వీనర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమాలపై అక్రమ నిర్బంధాన్ని ఖండిస్తున్నామని ప్రజాస్వామ్యుతంగా నిరసన తెలిపిన ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టరాదని అన్నారు. కార్యదర్శి ఎన్.రవిబాబు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ కలిసి ఐక్య ఉద్యమాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. విజయ గౌరి మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఉద్యమాల పట్ల చర్చలు జరిపి సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. సిఐటియు నాయకులు పవన్, యుటిఎఫ్ కార్యదర్శి ఎన్.రవిబాబు, కె.రమేష్‌బాబు, డివివి సత్యనారాయణ, ఎం.శ్రీనివాస్, మహాలక్ష్మి, శ్రీమణి, జెవి.సుబ్బారావు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

వాక్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

ధాన్యం ఒబ్బిడిపై రైతులకు సహకరించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వర్షాలు పడుతున్న నేపథ్యంలో పండించిన ధాన్యం తడకుండా ఉండేలా అధికారులు రైతులకు తగు సూచనలు అందించి వారి వెన్నంటే ఉండాలని జెసి ఎన్.తేజ్ భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రెవెన్యూ, పౌరసఫరాలు, వ్యవసాయ శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా ఉండేలా రైతులను అప్రమత్తం చేసి వారివాద్దనే ఉండి ధాన్యం మిల్లుకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా నూతన విధానంతో రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే తలంపుతో ధాన్యం కొనుగోలు చేసి ఆదుకుంటోందన్నారు. తుపాను కారణంగా వర్షాలు పడుతున్నందున వ్యవసాయ అధికారులు, ఇతర మండల స్థాయి అధికారులు రైతులను అప్రమత్తం చేయాలన్నారు. రాజమహేంద్రవరం, కొవ్వూరు ఆర్‌డిఒలు, మండల, ఆర్‌బికె ప్రత్యేకాధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకుని రైతులను అప్రమత్తం చేయాలన్నారు. గోకవరం మండలంలోని కొన్ని గ్రామాల్లో కోత కోసి కుప్పలు వేశారని, తన దృష్టికి వచ్చిందని, ఆ ధాన్యాన్ని కూడా ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పారు. రైతులు ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే కంట్రోల్ రూమ్ నెంబర్లు 8309487151, 08832940788లో ఉదయం 8.00 నుంచి రాత్రి 8.00 గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపరాడు. టెలి కాన్ఫరెన్స్‌లో ఆర్‌డిఒలు ఎ.చైత్ర వర్షిణి, ఎస్.మల్లిబాబు పాల్గొన్నారు.

అంబేద్కర్ కన్వెన్షన్ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి-కడియం

హాల్‌ను ప్రారంభిస్తున్న మోషేన్ రాజు

మండలంలోని వేమగిరి పార్కులో అంబేద్కర్ కన్వెన్షన్ హాల్‌ను రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు శనివారం ప్రారంభించారు. శనివారం ఈ కన్వెన్షన్ హాల్‌తో పాటు వేమగిరి మాజీ సర్పంచ్ కెవి.ధనుంజయ విగ్రహాన్ని, గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోషేన్ రాజుతో పాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన్ నాగేశ్వర్, రుడా చైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి తదితరులు మాట్లాడుతూ పార్కును ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దిన వ్యవస్థాపకులు బడుగు ప్రశాంత్ కుమార్ (చిన్ని), ఆయన మిత్ర బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు యాదల సతీష్ చంద్ర స్టాలిన్, మాజీ ఎంపిపి కాగిత సత్యభారతి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు, ఎంపిడిఒ కె.రత్నకుమారి, వైసిపి నాయకులు డాక్టర్ వెలుగుబంటి వెంకటాచలం, నక్కా రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

12,13న మండల విజ్ఞాన ప్రదర్శనలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పాఠశాల స్థాయి సైన్స్ ఫెయిర్స్ అనంతరం ఈ నెల 12, 13న మండలస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలు ఐదు ఉప అంశాల్లో నిర్వహించాలని డిఇఒ ఎస్.అబ్రహాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ప్రతి ఉప అంశం నుంచి ఒక్కొక్క ప్రాజెక్ట్ చొప్పున ఐదు అత్యుత్తమ ప్రాజెక్ట్‌లను జిల్లా స్థాయికి పంపాలని తెలిపారు. సైన్స్ ఫెయిర్ మండలంలోని ఒక ఉన్నత పాఠశాలలో, హెచ్‌ఎం, నోడల్ హెచ్‌ఎం, ఎంఇఒ చైర్మన్‌గా మిగిలిన హెచ్‌ఎంలు సభ్యులుగా నిర్వహించాలన్నారు. పాఠశాల పేరు, మండలము, జిల్లా వివరాలు వచ్చే విధంగా వీడియో తీయాలని, ఉత్తమమైన వాటిని కమిషన్‌కు పంపిస్తామని చెప్పారు. ఫోటోలు, పత్రిక ప్రకటనలతో మండల-2022 వైజ్ఞానిక ప్రదర్శన ఫైల్ తయారు చేయాన్నారు. వివరాలకు ఉప విద్యాశాఖాధికారి ఎం.తిరుమలదాస్, జిల్లా సైన్స్ అధికారి జివిఎన్‌ఎస్.నెహ్రూను సంప్రదించాలన్నారు.

జిల్లాలో 39,41,101ఉపాధి దినాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద ఈరోజు వరకు 39,41,101 పని దినాలు కల్పించినట్టు కలెక్టర్ డా కె.మాధవీలత శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదవారికి, కొద్దిపాటి నైపుణ్యం కలిగిన వారికి పనులు కల్పించే ఉద్దేశంతో జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్నట్టు చెప్పారు. జిల్లాకు 2022-23 సంవత్సరానికి 37 లక్షల ఉపాధి హామీ పని దినాలు కల్పించడం లక్ష్యం కాగా ఇప్పటికే 39.41 లక్షలు (106.51) లక్ష్యాలను సాధించి రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపినట్టు చెప్పారు.

దమ్మెన్నులో ఫ్యామిలీ ఫిజీషియన్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.ఉషా దేవి, 104 వాహన డాక్టర్ వెంకటేశ్వర్లు శనివారం దమ్మెన్నులో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాంలో 58 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన మందులు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఎంఎల్‌హెచ్ పి.రమ్య, ఎఎన్‌ఎం ఎస్ఎస్.నాగమణి, సూపర్‌వైజర్లు జి.వెంకటరాజు, కె.సుభాషిణి పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

గొల్లగూడెంలో గడపగడపకూ..

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలో బంధపురం గ్రామపంచాయతీ గొల్లగూడెం గ్రామంలో శనివారం 157 వ రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గోపాలపురం ఎంఎల్‌ఎ తలారి వెంకటరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి వైసిపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే వాటిని అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు

ఇద్దరికి మానవ హక్కుల పురస్కారం

ప్రజాశక్తి-కడియం

మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న ఇద్దరికి హ్యూమన్ ఎక్సలెన్స్-2022 పురస్కారం లభించింది. చిలుకూరి శ్రీనివాసరావు, నెక్సా షోరూం మెకానికల్ మేనేజర్ చౌటపల్లి వెంకటేష్‌కు ఈ పురస్కారాలు లభించాయి. శనివారం విజయవాడ హోటల్ ఐలాపురం కన్వెన్షన్‌లో ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవంలో ఎస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్ ద్వారా ఈ పురస్కారాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి రాజయోన, సౌత్ ఆఫ్రికా విద్యావేత్త థామస్ అన్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి భూహక్కు పథకం సర్వే

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో నందిగంపాడు, నేలటూరు గ్రామాలు మినహా మిగిలిన అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో రెవెన్యూ రికార్డులను సమీకరించడానికి సర్వేయర్లు రానున్నట్టు మండల రెవెన్యూ అధికారి ఎం.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. రైతులందరు సంబందిత దస్తావేజులు, పట్టాదారు పాస్ పుస్తకాలు, రెండు పాస్‌పోర్ట్ ఫోటోలు, బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్ కార్డు, జెరాక్స్‌లు, మొబైల్ నంబరు వివరాలు, జిరాక్స్ కాపీలతో గ్రామ రెవెన్యూ అధికారులకు సర్వే టీములకు సహకరించాలని ఆయన సూచించారు.

మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి శనివారం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండటం ద్వారా వాటిని సంరక్షించుకునే అవకాశం ఉందని తెలిపారు. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల తయారీ, సరఫరా, వాడకం వంటి నేరాలకు కఠినమైన శిక్షలు ఉన్నాయన్నారు. ఈ నేరాలలో పట్టుబడిన వారికి ఇంత కఠినమైన శిక్షలు, బెయిలు లభించడం కూడా కష్టతరమైన నేరాలుగా ఎందుకు పరిగణించ బడుతున్నాయో వివరించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని, నాడీవ్యవస్థ, మెదడు, ఊపిరితిత్తులు, గుండె జబ్బులు సంభవిస్తాయని. వీటి నుండి కోలుకోవడం అంత సులభతరం కాదని తెలిపారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ప్రజాశక్తి -దేవరపల్లి

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాల అధిరోహిస్తారని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పప్పు వెంకట రామారావు అన్నారు. దేవరపల్లిలోని బిహెచ్‌ఎస్ఆర్ అండ్ వి ఎల్ ఎం డిగ్రీ పీజీ కళాశాలలో శనివారం డిగ్రీ ప్రథమ సంవత్సరం ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రిన్సిపల్ బిడిఎన్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ విద్యార్థులకు కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.సువర్ణ రాజు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విక్రమ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డి.ఆనంద్ ప్రసాద్, వసతి గృహాల అధికారులు రమాదేవి, అధ్యాపకులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఏం లాభం.. విధుల్లేవ్.. నిధుల్లేవ్..!!

ఇళ్ల నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని ముక్కామలలో జగనన్న కాలనీ ధర్మగూడెం చెరువు లే ఔట్ వద్ద లబ్ధిదారులకు ఎంపిడిఒ సింగంశెట్టి రమేష్ శనివారం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. రెండు లేఔట్స్‌లో సుమారు 331 మంది లబ్ధిదారులు ఉన్నారని, ప్రస్తుతం 22 మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పూర్తి చేశారని చెప్పారు. ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్తు సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సిమెంటు, ఇసుక, ఐరన్ తీసుకుని నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. ఇంటి నిర్మాణం చేపట్టే వారికి అదనంగా ప్రైవేట్ బ్యాంకులో డాక్యుమెంట్స్ లోన్ ఇచ్చే ఏర్పాటు కూడా చేస్తున్నారని చెప్పారు. మహిళలు డ్వాక్రా సంఘంలో ఉంటే వారు కూడా లోన్ ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతా త్రిమూర్తులు, వైస్ ఎంపిపి వేంద్ర శ్రీనివాస్, ఎంపిటిసి గండేపల్లి రామకృష్ణ, హౌసింగ్ ఎఇ వెంకన్న బాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ జోగారావు, ఎలక్ట్రికల్ ఎఇ నిశ్చల్ పాల్గొన్నారు.

వర్షానికి తడిసిన వరి పంట

ప్రజాశక్తి-గోపాలపురం

పనలపై ఉన్న వరి పంట

పంటలు చేతికొచ్చే సమయంలో అకాల వర్షం కారణంగా తీవ్ర నష్టం కలిగిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంటలు కోతలు కోసి కుప్పలు వేసేందుకు ఆరబెట్టారు. మరికొన్ని పొలాలు చివరి దశలో ఉన్నాయి. ఈ తరుణంలో బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుపాను కారణంగా రెండు రోజులుగా వర్షాలు కురవడంతో కోతల కోసిన వరి పంటలు తడిసి ముద్దయ్యాయని ఆవేదన చెందారు. మండలంలోని పలు గ్రామాలలో వందలాది ఎకరాల్లో వరి పంటలు కోసి పనలపై ఉన్నట్లు తెలిపారు. ఈ అకాల వర్షం కారణంగా తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన చెందారు. కోతలు కోసి పచ్చిధాన్యం ఆరబెట్టే రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అధిక వడ్డీలు తెచ్చి పంటలకు పెట్టుబడి పెట్టామని పంట చేతికి వచ్చే సమయంలో పంట తడవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. గుట్టలు పోసిన ధాన్యం ఆరబెట్టినా ధాన్యం పోగు చేసేందుకు వాటిపై బరకాలు వేసేందుకు ఎంతో ప్రయాస పడుతున్నామని వాపోయారు.

తాగునీటి కుళాయిలకు మీటర్లు అన్యాయం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలకు మంచి నీళ్లు కూడా శాశ్వతంగా దూరమయ్యే రోజులు వచ్చాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చెత్త పన్నుతో జనాన్ని పిండేస్తున్న వైసిపి సర్కారు తాగునీటి కుళాయిలకు మీటర్లు బిగిస్తోందన్నారు. విజయవాడలో ఇంటి కుళాయిలకు మీటర్లను బిగించి ఆ విధానాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనను ఆయన ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండిరచారు. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఈ మీటర్లను బిగించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని ఆరోపించారు. 24 గంటలూ నీటి సరఫరా పేరుతో నీటి మీటర్లు పెట్టడం సరికాదని, భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ ఇళ్లల్లో బిందెలు, బకెట్లలో నీళ్లు కొనుక్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ మీటర్లు, విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలు మోయ లేకపోతున్నారని, ఇప్పుడు నీటి మీటర్లు కూడా తోడైతే ఇక ప్రజలకు మంచినీరు కూడా దొరకని పరిస్థితి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాల్లో ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్నులు పెంచారని, ఏనాడూ లేని విధంగా చెత్తపై పన్ను వేశారని, ఇప్పుడు మంచినీటితో వ్యాపారం చేసి ఖజానా నింపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావించటం దారుణమన్నారు. ప్రజాభిష్టానికి భిన్నంగా నీటి మీటర్లు బిగించడం ప్రజా వ్యతిరేక చర్య అని పేర్కొన్నారు.

విద్యార్థి దశ నుంచే లక్ష్యం అవసరం

ప్రజాశక్తి-తాళ్లపూడి

విద్యార్థి దశ నుండే లక్ష్యాలను నిర్దేశించుకుని పోటీ పరీక్షలకు సన్నద్ధమైతే ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని పలువురు వక్తలు అన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకుని పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు మానవత శాఖ ఆధ్వర్యంలో బల్లిపాడు కాకర్ల రామయ్య సుబ్బాయమ్మ కళ్యాణ మండపంలో శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొవ్వూరు ఆర్‌డిఒ మల్లిబాబు మాట్లాడుతూ విద్యార్థులంతా ఉన్నత విలువలతో చదువు కొనసాగిస్తూ నిర్దేశిత లక్ష్యాలతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మరో ముఖ్య అతిథి ఏలూరు సిఐ డి.ప్రసాద్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాలకు రాబోయే 40 రోజులు కీలకమని అంటూ ఇప్పటినుండే లక్ష్యసాధనలో ఉండాలని సూచించారు. తాళ్లపూడి ఎస్ఐ కెవి.రమణ మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు పోటీతత్వంతో చదువుకోవాలన్నారు. మానవత అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు సింహాద్రి జనార్ధనరావు, రీజనల్ చైర్మన్ వి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

సమాజంలో అట్టడుగున ఉన్నవారిని గుర్తించి వారికి కావలసిన సదుపాయాలు అందించడంలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ సేవలు అభినందనీయమని సిఐడి ఎఎస్‌పి వి.గోపాకృష్ణ అన్నారు. శనివారం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర ధ్దాశ్రమంలో నిర్వహించిన ఉచిత కళ్లజోళ్ల పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపాల కృష్ణ సిపి రెడ్డి చారిటబుల్ తరపున రూ.10 వేల విలువైన కళ్ల జోళ్లను ప్రసాద రెడ్డి స్వర్ణాంధ్ర కు అందించారు. స్వర్ణాంధ్ర నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ 25 ఏళ్లుగా స్వర్ణాంధ్ర సేవా సంస్థ సుమారు 1008 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వేలాది మందికి సేవలు అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ ఇంజనీర్ రామానుజం, డిఎస్‌పి విజయకుమార్, సిపి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధినేత చింతా ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

భూ సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఈ నెల 11 నుంచి మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించనున్న వైయస్సార్ జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంలో చేపట్టిన సర్వేకు రైతులు ప్రజలు సహకరించాలని తహశీల్దారు టి.రాధిక కోరారు. రావూరుపాడు, వేగేశ్వరపురం, బల్లిపాడు, ప్రక్కిలంక గ్రామాలను మినహాయించి మిగిలిన గ్రామాల్లో రెవెన్యూ సర్వే అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తారని, అధికారులకు అందరూ సహకరించాలని తహశీల్దారు కోరారు.

రోడ్ల పనులతో అవస్థలు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి గ్రామంలో చంద్రబాబు కాలనీలో చేపట్టిన రోడ్ల పనుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా విడుదలైన రూ.ఆరు లక్షలతో కాలనీలో రోడ్లపై క్వారీ చట్టు వేస్తున్నారు. రోడ్లపై వేసిన చట్రు గుట్టలను రోజులు గడుస్తున్నా కొన్నిచోట్ల సరి చేయకుండా, రోలింగ్ చేయకుండా కాలయాపన చేస్తున్నారు. దీంతో స్థానికులు ఆ రోడ్లపై నడవడానికి, బైకులు పోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై వేసిన క్వారీ చట్రును త్వరగా రోలింగ్ చేయాలని, అడ్డంగా వేసిన గుట్టలను సరి చేయాలని కాంట్రాక్టర్‌ను స్థానికులు కోరుతున్నారు. దీనిపై అధికారులు పనులను వేగవంతం చేయాలన్నారు.

హక్కులపై చైతన్యం ఉండాలి

ప్రజాశక్తి-గోపాలపురం

ప్రజలకు ఉన్న తమ హక్కులు పట్ల చైతన్యం కలిగి ఉండాలని పారా లీగల్ అడ్వకేట్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని గోపాలపురం, వెలచింతల గూడెంలో కొవ్వూరు మండల లీగల్ సర్వీస్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా లీగల్ అవేర్‌నెస్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికీ ఉన్న హక్కుల గురించి తెలియజెప్పేందుకు ఈ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. మానవ హక్కులలో సామాజిక, ఆర్థిక, ఆరోగ్య, విద్య హక్కులు కూడా ఉన్నాయని అన్నారు. ప్రకృతిసిద్ధ హక్కులే ప్రాథమిక హక్కులు కూడా ఉన్నాయన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐడి దినేష్‌కుమార్

లైసెన్స్ లేకుండా

విదేశాలకు ఉద్యోగులను పంపడం నేరం

- ఏజెంట్లకు ఎస్‌పి రవీంద్రబాబునాథ్ హెచ్చరిక

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఇతర దేశాలకు ఉద్యోగాలపై వ్యక్తులను పంపించేటప్పుడు ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ లేని ఏజెంట్లు ఉద్యోగాలపై వ్యక్తులను పంపించడం చట్టరీత్యా నేరమని ఎస్‌పి ఎం. రవీంద్రనాథ్ బాబు హెచ్చరించారు. కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్‌పి పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాస్‌పోర్ట్, వీసాలు, విదేశాల్లో ఉద్యోగాలు, విదేశీ వర్తకులకు సదుపాయాలు కల్పిస్తున్న అధికారిక, అనధికారిక, ఏజెంట్లు, మధ్యవర్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు పాల్గొని మాట్లాడారు. ఉద్యోగాల కోసం, జీవనోపాధి కోసం, మన రాష్ట్రం నుంచి అనేక మంది నిరక్షరాస్యులు మహిళలు, కఠినమైన శారీరక శ్రమ ఉండే పనికి వెళుతున్నారన్నారు. వారికి విదేశాల్లో భాష రాక ఉపాధి కల్పించే వారి వలన అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇతర దేశాలకు కార్మికులను పంపేవారు లైసెన్స్ లేని వారందరూ తప్పనిసరిగా విదేశాంగ శాఖ - ప్రొటెక్టర్ జనరల్ ఆఫ్ ఎమిగ్రాంట్స్ నుంచి లైసెన్స్ పొందాలన్నారు. లైసెన్స్ లేకుండా వ్యక్తుల్ని రకరకాల పనులు ఇప్పిస్తామని విదేశాలకు పంపేవారిపై చట్ట ప్రకారం చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తాడేపల్లి నుంచి వచ్చిన ఆంధ్ర రాష్ట్ర నాన్ - తెలుగు సొసైటీ సీఈవో కే దినేష్ కుమార్ మాట్లాడుతూ వివిధ దేశాల్లో నివసిస్తున్న ప్రవాస ఆంధ్రులకు సూచనలు ఇస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం ఏపి ఎన్‌ఆర్‌టిఎస్ హెల్ప్‌లైన్ నెంబర్ 918632340678, 918500027678 నంబర్లు 365 రోజులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ నంబర్లను ప్రజా ప్రాచుర్యం పొందేలా ఏజెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రవాస ఆంధ్రుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్థను ప్రారంభించిందని, విదేశాల్లో ఉన్న ఆంధ్రాలోకి ఎలాంటి సమస్య వచ్చినా, తమ సంస్థను సంప్రదిస్తే వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌బి డిఎస్‌పి ఎం అంబికా ప్రసాద్, కాకినాడ డిఎస్‌పి పి.మురళీకృష్ణారెడ్డి, పెద్దాపురం ఇన్చార్జి డిఎస్‌పి ఎస్.మురళీమోహన్, ఇన్‌స్పెక్టర్లు ఈశ్వరుడు, నాగేశ్వర్ నాయక్, శ్రీరామ కోటేశ్వరరావు, కే శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక లిటరరీ అసోసియేషన్ గ్రౌండ్‌లో గిప్టా, లిటరరీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయస్థాయి టెన్నిస్ పోటీలు శనివారం ఉత్సాహంగా కొనసాగాయి. టెన్నిస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాజా సూరిబాబు రాజు, పసల పద్మ రాఘవరావు, లిటరరీ అసోసియేషన్ కార్యదర్శి జాస్తి రమేష్ లు మాట్లాడుతూ ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి 140 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. శనివారం 35 ప్లస్, 45 ప్లస్, 55 ప్లస్, 65 ప్లస్,70 ప్లస్ సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారన్నారు. ఈ నెల 14వ తేదీ వరకు ఈ పోటీలు కొనసాగు తాయన్నారు.

క్లీన్ సిటీ ప్రోగ్రామ్‌కు సహకరించండి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

క్లీన్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ఈనెల 12 నుండి 18వ తేదీ వరకు ఏలేశ్వరం నగర పంచాయతీలో చేపట్టనున్న క్లీన్ సిటీ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఇన్చార్జ్ కమిషనర్ కె.శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటనలో 12,13 తేదీలు క్లస్టర్ వారీగా, 14 వ తేదీ వార్డుల వారీగా 15వ తేదీ నగర పంచాయతీ వారీగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా వార్డుల వారీగా వాలంటీర్లు మెప్మా ఎస్‌హెచ్‌జి సభ్యులు, ఆర్పీలు ఇంటింటికి వెళ్లి తడిచెత్త పొడి చెత్త విభజనపై అవగాహన డస్ట్ బిన్లు అందజేత కార్యక్రమం చేపడతారన్నారు. 16వ తేదీన సచివాలయాల వద్ద, 17వ తేదీన వార్డులలోను, 18వ తేదీన పట్నంలోనూ గ్రీన్ సిటీ గ్రీన్ సిటీ నినాదంతో ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

రాష్ట్రపతి నుండి మెడల్ స్వీకరిస్తున్న శ్రీనివాసరెడ్డి

(ఇన్‌సెట్‌లో) శ్రీనివాస్ రెడ్డి

ఐఎఎస్ టాపర్ శ్రీనివాస్ రెడ్డి

-రాష్ట్రపతి ముర్ము నుంచి మెడల్ స్వీకరణ

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ నగరానికి చెందిన ఐఎఎస్ టాపర్ సాడి శ్రీనివాసరెడ్డి అరుదైన ఘనత సాధించారు. 2021-22కి జరిగిన యూపీఎస్సీ పరీక్షల్లో టాప్ స్థానం దక్కించుకుని ఐఎఎస్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఐఎఎస్ శిక్షణ పొందుతున్న ముస్సోరిలోని లబసనలో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ కోర్సులో టాపర్‌గా నిలవడంతో శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి రాష్ట్రపతి మెడల్‌ను అందుకున్నారు. ఫౌండేషన్ కోర్సులో డైరెక్టర్ గోల్డ్ మెడల్‌ను కూడా అందుకున్నారు. శ్రీనివాస రెడ్డి కాకినాడ జెఎన్‌టియులో బీటెక్ పూర్తి చేశారు. ఆర్బిఐ, సెబి వంటి సంస్థల్లో ఉన్నత స్థాయి ఉద్యోగానికి అవకాశాలు వచ్చినా చేరకుండా పట్టుదలతో ఐఎఎస్‌కు ఎంపిక కావాలని పోటీ పరీక్షల్లో యుపిఎస్‌సిలో ఉత్తీర్ణులయ్యాడు. సుమారు పదహారేళ్ల తర్వాత తెలుగు వ్యక్తిగా ఐఎఎస్‌కు రాష్ట్రపతి మెడల్ అందుకోవడం సంతోషంగా ఉందని శ్రీనివాసరెడ్డి చెప్పారు.

గోదారి గలగలలు

కష్టాలు... కడగండ్లు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో రైతులను 'మాండూస్' తుపాను నష్టాలను తెచ్చిపెట్టింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ప్రారంభమైన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారి తుపాను రూపంలో కన్నెర్ర చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో వారంతంలో వివరి రెండ్రోజులు జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిశాయి. దీంతో పంటను రక్షించుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని వాపోతున్నారు. అత్యధిక మంది పంటను పొలాల్లోనే కుప్పలుగా వేసుకుని వాటిపై టార్పాలిన్‌లు వేయగా ఇంకొందరు కల్లాలకు తరలించి భద్రపరుచుకున్నారు. ఆయిన ప్పటికీ రైతులకు తేమ కష్టాలు తప్పేలా లేవని చెబుతున్నారు. మరోవైపు కాలువ, నదీ పరివాహక ప్రాంతాల్లోని పొలాల్లో నీటి తడులు ఉన్నాయి. అటువంటి చోట ఇబ్బందికర పరిస్థితులు నెలకొ న్నాయి. సంప్రదాయ పద్ధతిలో కోసిన వరిచేను ఎండిన తరు వాత కుప్పలు పెట్టాల్సి ఉంటుంది. ధాన్యం కొనుగోలు ప్రక్రియ అస్తవ్యస్తంగా మారటే ఈ దుస్థితికి కారణమని తెలు స్తోంది. రైతు భరోసా కేంద్రాల్లోసాంకేతిక సమస్యలు వెంటా డుతూ కొనుగోలు నత్తనడకన సాగుతున్నాయి. మరో వైపు రైతులకు అనువదలైన గన్నీ సంచులు పూర్తి స్థాయిలో లేకపోవటంతో ధాన్యం కళ్లాల్లోనే మిగిలిపోయిందని తెలుస్తోంది. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు.

ఆక్వా రైతు దిగాలు

గత నెల రోజులుగా రొయ్యల ధరలు నేలను తాక టంతో ఆక్వా రైతుల్లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో 100 కౌంట్ రూ.220 ఉండగా ప్రస్తుతం రూ.150 నుంచి రూ.160 మించడంలేదు. రొయ్యల సాగు చేసే రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తామని చెప్పటంతో రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో కమిటీ వేసి ధర నిర్ణయించిన విషయం విదితమే. కనీసం రూ.230 చెల్లించాలని తెలిపింది. అయితే ఈ ధర ప్రకటనకే పరిమితమైంది. మేత సరఫరా చేసే వ్యాపారులు డిసెంబరు ఒకటో తేదీ నుంచి అరువు ఇవ్వటం లేదని తెల్చి చెప్పటంతో ఆందోళన నెలకొంది. రొయ్యలు సాగుకు రూ. లక్షల్లో వెచ్చించాల్సి వస్తోంది. డీజిల్, విద్యుత్, రొయ్య పిల్లల కొనుగోలుకు తప్పని సరిగా పెట్టుబడి ఖర్చు చేయాలి. రొయ్యలకు వినియోగించే మేత, ప్రొ బయాటిక్స్, ఇతర మందులను వ్యాపారుల నుంచి అరువుగా తెచ్చుకోవటం పరిపాటి. అయితే ప్రస్తుతం వ్యాపా రులు డిసెంబరు1 నుంచి అరువు ఇచ్చేది లేదని తెల్చి చెప్పేయటంతో, మరో వైపు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవటంతో రైతులు వచ్చిన ధరకు విక్రయించేస్తున్నామని చెబుతున్నారు. ఆ విధంగా గడిచిన నెల రోజుల్లో 10 వేల ఎక రాల్లో రొయ్యలను మధ్యలోనే పట్టేసినట్లు తెలుస్తోంది. ప్రాసెసింగ్ యూనిట్లు, వ్యాపారులు ఏ రోజు కారోజు ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు.

ప్రమాదాలకు కారణమైన అధికారుల నిర్లక్ష్యం

అధికారుల నిర్లక్ష్యం ప్రమాదాలకు నెలవుగా మారింది. దువ్వాడ రైల్వే స్టేషన్‌లో జోగీ- ప్లాట్‌ఫామ్ మధ్య చిక్కుకుపోయి తీవ్ర గాయాలపాలైన అన్నవరం యువతి ఎం. శశికళ మృతి చెందిన విషయం విదితమే. మృత్యువుతో పోరాడి ఓడిపోయిన ఘటన జిల్లా ప్రజలను కలచి వేసింది. మరో వైపు అదే రోజు క్వారీలో జరిగిన అక్రమ పేలుళ్ల ఘటనలో గిరిజన దంపతులు మృత్యు వాత పడ్డారు. ఈ రెండు ఘటనలకు అధికారుల పర్యవేక్షణ లేమే కారణమని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. రైల్వే స్టేషన్‌లలో ప్లాట్‌ఫాం ఎత్తు కొన్ని చోట్ల అస్తవ్యస్తంగా జరిగింది. దీంతో ప్లాట్‌ఫాంకు రైలు బోగీకి పెరిగిన దూరం మృత్యువులా కాటేస్తోంది. దువ్వాడలో ఎంఎవి చదువుతున్న శశికళ దువ్వాడ రైల్వే స్టేషన్‌లో దిగే క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. రైల్వే రెస్క్యూ బృందం ప్లాట్ ఫామ్‌పై దిమ్మెల తొల గించి ఆమెను బయటకు తీసి ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. రౌతులపూడి మండలంలో గిరిజన దంపతులైన వరహాలు, లక్ష్మీ దుర్భాభవానీల మృత్యువాత వారి చిన్నారులను అనాథలను మిగిల్చింది. క్వారీ రాళ్ల కోసం వెళ్లిన సందర్భంలో ఆ ప్రాంతంలో ఊహించిన రీతిలో భారీ పేలుళ్లతో చిక్కుకున్నారు. పెద్ద పెద్ద బండరాళ్లు పైన పడటంతో నుజ్జు నుజ్జయి మృతి చెందారు. అక్కడే గ్రామ స్థాయి నాయకుడు మరి కొందరితో కలసి దొడ్డిదారిన పేలుడు సామాగ్రి తెప్పించి ఈ క్వారీలో అక్రమ తవ్వకాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారుల వేధింపులకు నిరసనగా అంగన్‌వాడీల ఆందోళన

అధికారుల వేధింపులకు నిరసనగా అంగన్‌వాడీలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆందోళనలు మిన్నంటాయి. ఏపి ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ పర్యటనను అడ్డుకున్నారంటూ అధికారులు చేసిన హడావుడి కారణంగా కొండకోడి మండలానికి చెందిన సుబ్బలక్ష్మి అనే కార్యకర్త గుండెపోటుతో మరణించిన విషయం విదితమే. మండల స్థాయి అధికారుల నుంచి రాష్ట్ర స్థాయి అధికారులు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారంటూ అంగన్‌వాడీలు ఆందోళన బాట పట్టారు.

నేరాలు ఘోరాలు

వివాహిత అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్లలో వివాహిత శనివారం అనుమానాస్పదంగా మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలివి.. సంకులు తేజశ్రీ భర్త సంకుల రాంబాబుని దేవరపల్లి మండలం చిన్నాయగూడెం. ఇతను నల్లజర్లకు చెందిన జుసనబోయిన నాగేశ్వరరావు కుమార్తెను రెండేళ్ల క్రిత వివాహం చేసుకొని నల్లజర్లలో ఉంటు న్నాడు. వీరికి ఏడాది వయసు ఉన్న కుమార్తె సందిని ఉంది. తేజశ్రీ, భర్త రాంబాబుల మధ్య విభేదాలు కారణంగా రాంబాబు కొద్దిరోజులుగా స్వగ్రామం చిన్నాయ గూడెంలో ఉంటూ తేజశ్రీ మొబైల్‌కు నిన్ను చంపేస్తాను అని మెసేజ్ పంపి నట్లు సమాచారం. శనివారం ఉదయం రాంబాబు భార్య తేజశ్రీ ముఖంపై దిండి ఉంచి అదిమిపెట్టి ఊపిరాడకుండా చేసి చనిపోయిన అనంతరం కుర్చీలో కూర్చోబెట్టి తాడు మెడకు వేసి పైన వేలాడదీసి, కుమార్తె నందిని నె పక్కింట్లో వారికి అప్పజెప్పి అక్కడి నుండి వెళ్లిపోయినట్లుగా బంధువులు ఆరో పిస్తున్నారు. ఈ ఘటనపై తేజశ్రీ తండ్రి నాగేశ్వరరావు పోలీసులకు చేసిన ఫిర్యాదు చేశారు. సిఐ అర్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌ఐ ఎం.మోహన్ రావు మృతదేహాన్ని తాడేపల్లిగూడెం ప్రభుత్వ సుపత్రికి పిఎం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో మృతి చెందిన వ్యకి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తాళ్లపూడి

బల్లిపాడు ఏటిగట్టుపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలివి.. గురుగుబెల్లి ఆనందరావు ఇటుక బట్టీలో పనిచేస్తున్న కార్మికుడు. టిఫిన్ తేవడానికి వెళుతుండగా కొవ్వూరు వైపు వెళ్తన్న లారీ వెనక నుంచి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తాళ్లపూడి ఎస్ఐ కెవి.రమణ తెలిపారు. మృతిని భార్య రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

తెలుగుతో పాటు.. ఆంగ్లమూ ముఖ్యమే..

-రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కాకినాడ

ఆధునిక పోటీ ప్రపంచంలో అత్యున్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే తెలుగుతో పాటు ఆంగ్లమూ ముఖ్యమేనని ఈ విషయాన్ని గుర్తించి, దార్శనికతతో ముఖ్యమంత్రి ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా కొమ్మినేని శ్రీనివాసరావు ప్రెస్ అకాడమీ కార్యదర్శి ఎం.బాల గంగాధర్ తిలక్‌తో కలిసి తొండంగి మండలం, బెండపూడి జడ్‌పి ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యా ర్థులు ఇంగ్లీష్ భాషను నేర్చుకుంటున్న తీరును, స్టోరీ టెల్లింగ్, స్కిట్స్ తదితరాల ద్వారా భాషా నైపుణ్యాలు పెంపొందించుకున్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారని పేద పిల్లలకు సైతం ఇంగ్లీష్ మీడియం చదువులను దగ్గర చేశారన్నారు. గ్రంథలయాలకు వెళ్లడం, క్రీడా స్ఫూర్తిని చాటడం, విజ్ఞాన సముపార్జనకు నిత్యం శ్రమించడం వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. బెండపూడి ఉన్నత పాఠశాల ఇంగ్లిష్ ఉపాధ్యాయులు, రైజ్ సమన్వయకర్త జీవీ ప్రసాద్, హెచ్ఎం జి.రామకష్ణారావు తదితరులను చైర్మన్ శ్రీనివాసరావు సత్కరించారు. కొమ్మినేని శ్రీనివాసరావు రచించిన ఆంధ్ర టు అమెరికా పుస్తకం గురించి కొందరు విద్యార్థులు ప్రస్తావించగా ఇంగ్లిష్ నైపుణ్యాలతో నేడు బెండపూడి విద్యార్థులు ఆంధ్ర ఖ్యాతిని అమెరికాకు చేర్చారని ప్రసాద్ మాస్టర్ పేర్కొన్నారు. పాఠశాలకు వచ్చిన ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావును, ప్రెస్ అకాడమీ కార్యదర్శి బాలగంగాధర్ తిలక్‌ను పాఠశాల ఉపాధ్యాయ బందం ధన్యవాదాలు తెలియజేస్తూ సత్కరించింది. కార్య క్రమంలో తొండంగి మండల విద్యాధికారి ఎస్.కె.బాబ్జి, ఎస్ఎస్ఏ కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి చామంతి నాగేశ్వరరావు, హెచ్ఎం జి.రామకృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. తొండంగి వైస్ ఎంపీపీ ఎన్.గంగబాబు చైర్మన్ శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులతో -రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరావు

గౌహతి సదస్సులో కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ రమేష్

డిజిటలైజేషన్‌తో విప్లవాత్మక మార్పులు

- గౌహతి సదస్సులో కమిషనర్ రమేష్

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

డిజిటలైజేషన్ ప్రోత్సహించడం వల్ల అనూహ్యమైన మార్పులతో పాటు ఎంతో ప్రగతిని సాధించగలుగుతున్నామని కాకినాడ నగరపాలకసంస్థ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. అస్సాం ప్రభుత్వం ఆధ్వర్యంలో అక్కడి ఐటి శాఖ పర్యవేక్షణలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కాంక్లేవ్ పేరిట గౌహతిలో జరిగిన సదస్సులో కాకినాడ కమిషనర్ ప్రధాన వక్తగా హాజరయ్యారు. నేషనల్ హెల్త్ మిషన్ సీఈవో డాక్టర్ ఆర్.ఎస్.శర్మ, అస్సాం ప్రభుత్వ ఐటి విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ అనురాగ్ గోయల్‌తోపాటు అనేక మంది సీనియర్ ఐఎఎస్‌లు, దేశంలోని ప్రముఖ ఐటి కంపెనీల ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. ఈ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న కమిషనర్ డిజిటలైజేషన్ ఫలితాలపై ప్రసంగిస్తూ, కాకినాడ కార్పొరేషన్‌లో డిజిటలైజేషన్‌తో సాధించిన ప్రగతిని అక్కడి నిర్వాహకులు, ప్రతినిధులకు వివరించారు. వర్చ్యువల్ క్లాస్‌రూమ్‌లు, డిజిటల్‌తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా డ్రాప్‌అవుట్స్ తగ్గి, విద్యార్థుల హాజరుశాతం పెరగడంతోపాటు విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్నప్రతిభను వెలికితీసే అవకాశం కలిగిందన్నారు. బాలికల విద్యాశాతం కూడా పెరగడంతోపాటు కరోనా సమయంలో వీటి ద్వారా డిస్టెన్స్ లెర్నింగ్ విద్యను అందించి, 13 శాతం విద్యార్థుల సంఖ్య కూడా పెంచగ లిగామన్నారు. ఇక ఎపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ ద్వారా దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ కూడా ఎంతో విజయవంతంగా జరుగుతోందన్న విషయాన్ని అక్కడి ప్రతినిధులకు వివరించారు. పారిశుధ్య నిర్వహణలో పనిచేసే వాహనాలకు వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయడం వల్ల ఏ సమయంలో ఏ వాహనం విధుల్లో పనిచేస్తున్నది లేనిది తెలిసే వెసుబాటు కలిగిందన్నారు. నిరంతర సీసీ కెమెరా పర్యవేక్షణతోపాటు హ్యూమన్ రీసోర్స్ మేనేజ్‌మెంట్‌సిస్టమ్ (హెచ్‌ఆర్ ఎంఎస్) యాప్ ద్వారా నేరుగా ప్రభుత్వ యాప్‌కు అనుసంధానం చేసే విధానం కూడా మరెంతోప్రయోజనాన్ని ఇస్తోందన్నారు. సెన్సార్లతో కూడిన స్మార్ట్ లైట్లు కూడా ఏర్పాటు చేశామన్నారు. మరీ ముఖ్యంగా ప్రతీ ఇంటికి ఆర్‌ఎఫ్‌ఐడి ట్యాగ్‌ను ఏర్పాటు చేసి ప్రతీ కార్మికుడు విధిగా చెత్త సేకరణకు వెళ్ళినప్పుడు ఆ ట్యాగ్‌ను స్కాన్ చేయాలనే నిబంధన ఉండడం వల్ల పారదర్శక సేవలకు ఆస్కారం లభించిందన్నారు. 24 గంటలు పనిచేసే కాల్‌సెంటర్ వల్ల కూడా అనేక ప్రయోజనాలను పొందగలిగామన్నారు. ముఖ్యంగా విపత్తుల నివారణలో కూడా ప్రాణ ఆస్తి నష్టాలను తగ్గించేలా మెరుగైన ఫలితాలు సాధించగలిగామన్నారు.

రూ.2.35 లక్షల అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా ఎస్‌పి యం. రవీంద్రనాథ్ బాబు వారి ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, ఎస్ఇబి అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) పి.శ్రీనివాస్‌కు అందిన సమాచారం మేరకు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్‌ఆధ్వర్యంలో తొండంగి మండలం నర్సిపేటలో యానాం పుదుచ్చేరి రాష్ట్రం నుంచి భారీ స్థాయిలో అక్రమంగా రవాణా చేస్తున్న అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ మార్కెట్లో సుమారు రూ. 2,35,000 విలువ గల 828 యానాం మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, కారు సీజ్ చేశారు. వీరిపై సబ్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. దాడుల్లో చాకచాక్యంగా వ్యవహరించిన ఎఎస్‌పి పి. శ్రీనివాస్ ఎఎస్ అజయ్ కుమార్ సింగ్, అధికారులు పి. సునీల్ కుమార్, అడబాల సతీష్, సిబ్బంది సిహెచ్ వి. నారాయణ రెడ్డి, అగ్గిరాముడు లను ఎస్‌పి రవీంద్రనాథ్ బాబు అభినందించారు.

స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎఎస్‌పి శ్రీనివాస్, అధికారులు

కౌశల్ రాష్ట్రస్థాయి పోటీలో నాగేంద్ర ప్రతిభ

ప్రజాశక్తి ఏలేశ్వరం:

. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రతిభ అన్వేషణ పోటి (కౌషల్ 2022)లో సైన్స్ పోస్టర్ ప్రెజెంటేషన్‌లో ధర్మవరం పాఠశాల 9వ తరగతి విద్యార్థి రాయి నాగేంద్ర నాలుగవ స్థానం సాధించాడు. హెచ్ఎం శాంతి సుప్రియ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కౌశల్ 2022లో ఇద్దరు విద్యా ర్థులు బహుమతులు పొందారన్నారు. అనంతరం శుక్రవారం రాష్ట్రస్థాయిలో పోటీలో నాగేంద్ర నాలుగో స్థానం సాధించినట్లు తెలిపారు. నాగేంద్రను ఎంఇఒ వి.రాజబాబు, పాఠశాల చైర్మన్ కె. రాజబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

వల్లభ స్వామి ఆలయానికి రూ.1,67,948 ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతిలోని శంగార వల్లభ స్వామి ఆలయాన్ని యాత్రికులు దర్శించుకున్నారని ఈవో పులి నారాయణమూర్తి తెలిపారు. శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.1,29,280, అన్నదానం విరాళాల ద్వారా రూ.38,668 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు ప్రజాప్రతినిధులు కుంచే బుచ్చిరాజు,కర్రి జగదీష్,ఆలయ సిబ్బంది కృష్ణమోహన్‌రావు, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు, అంజనీ కుమార్, గ్రామస్తులు సహాయ సహకారాలు అందించారన్నారు.

IN THE HON'BLE COURT OF THE JUDGE : FAMILY COURT AT: VISAKHAPATNAM

E.P. 20/2022 in G.W.O.P.1482/2018

Between:
Sri Madabattula Kiran Kumar ...D.Hr/ Petitioner
And:
Smt. Madabathula Gayathri ...J.Dr/Respondent

NOTICE

To,
J.Dr/ Respondent:
Smt. Madabathula Gayathri,
W/o.M.Kiran Kumar,
Hindu, aged 38 years,
C/o.Vanapalli Saibabu,
D.No.46-6-46/A,
Behind YSRC Office,
Near Umaramalingeswara Kalyanamantapam,
Rajahmundry-533101.

Please take notice that the above case filed by the D.Hr/ Petitioner against you and the matter stands posted to 29-12-2022 for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on 29-12-2022 at 10:30 A.M in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Court)

K. TIRUMALA PRASAD,
Advocate
D.No.49-26-31, Madhuranagar,
Visakhapatnam-16.
Cell: 7989883805

కోర్టు నోటీసు
మహారాజశ్రీ రామచంద్రపురం గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం. 107/2021

బిట్వీన్:
శివనేని సత్యనారాయణమూర్తి -వాది
అండ్
ఉప్పులూరి అనంతలక్ష్మి సత్యవతి దేవి అనే శ్రీదేవి వగైరాలు -ప్రతివాదులు
టు:
డి-5: చీమలకొండ శ్యామల అనే ఉప్పులూరి శ్యామల, భర్త: భరద్వాజ్, D/o. ఉప్పులూరి సూర్యనారాయణ, C/o. ఉప్పులూరి అనంతలక్ష్మి సత్యవతి దేవి అనే శ్రీదేవి, శివల గ్రామం, కె.గంగవరం మండలం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఎ.పి. -5వ ప్రతివాది

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా సదరు పైన తెలిపిన వాది ప్రతివాదులుపై పై కోర్టు నందు ప్రామిసరీ నోటు బాకీ వసూలుకై వ్యాజ్యం దాఖలు చేసియున్నారు. సదరు వ్యాజ్యం నందు 5వ ప్రతివాదికి ఎన్ని పర్యాయములు కోర్టు వారు సమన్లు పంపించినను వాటిని తీసుకోనందున, సమన్లు జారీ జరగనందున ఈ పత్రికా ప్రకటన ద్వారా 5వ ప్రతివాదికి తెలియజేయునదేమనగా సదరు పై వ్యాజ్యం విచారణకై కోర్టు వారు ది. 13-12-2022 కి వాయిదా వేసియున్నారు. కావున పైన వివరించిన తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు 5వ ప్రతివాది స్వయంగా గాని లేదా వారి తరపు ప్లీడరు గారి ద్వారా గాని హాజరై సమాధానం దాఖలు చేసుకోవలెను. అట్లు విఫలమైన యెడల కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
కర్రి రామకృష్ణ
ద్రాక్షారామ న్యాయవాది
తేది:10-12-22 సెల్:9908031301

చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్ .. సొమ్ము రికవరీ

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

ఉండ్రాజవరం మండలం పాలంగి గ్రామంలో ఈ నెల 3న కనక దుర్గా ట్రేడర్స్ సిమెంట్, ఇనుము దుకాణంలో జరిగిన చోరీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి చోరీ సొమ్ముతో పాటు బంగారం, వెండి రికవరీ చేసినట్లు అడిషనల్ ఎస్‌పి జి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఇదే షాప్‌లో పనిచేస్తున్న వ్యక్తి కుసుమ వంశీ తన స్నేహితుడైన ముద్దపురం గ్రామానికి చెందిన కాశీ సాయి ద్వారా తాడేపల్లిగూడెం పోలీస్‌స్టేషన్లో పలు కేసుల్లో నిందితుడైన లంకలపల్లి గ్రామానికి చెందిన చందు అనే చంద్రశేఖర్‌లతో కలిసి దొంగతనానికి పాల్పడ్డారు. షాపు యజమాని ముళ్ళపూడి దుర్గానాథ్ 3న షాపులో అమ్మకాలకు సంబంధించి రూ.38,50,000 నగదు బీరువాలో పెట్టటం కుసుమ వంశీ గమనించాడు. ఆ డబ్బు దొంగలించడానికి ప్రణాళిక తయారుచేశాడు. 3న తనతో పాటు మిగిలిన ఇద్దరితో కలిసి షాప్ షట్టర్ పై భాగంలో గల ఖాళీ స్థలంలో నుంచి వంశీ షాపులో నికి దిగి బీరువాలో ఉన్న మొత్తం నగదుతో పాటు 110గ్రాముల బంగారు నాణేలు, 1200 గ్రాముల బరువు గల వెండి వస్తువులు చోరీచేశాడు. మరలా షట్టర్ పై భాగము నుంచి బయటకు వచ్చారు. అక్కడే కొద్ది దూరంలో ఉన్న మిగిలిన ఇద్దరు నిందితులతో కలిశాడు. దొంగలించిన సొమ్ములో లంకలపల్లి చందు రూ.12 లక్షల 50 వేల నగదు, వెండి వస్తువులు, కుసుమ వంశీ రూ.13 లక్షల నగదు, బంగారు నాణాలు తీసుకోగా, కాశీ సాయి రూ.13 లక్షల నగదు తీసుకొని వారి వారి ఇళ్లకు వెళ్లిపోయారు. మరునాడు జరిగిన సంఘటనపై యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నామని అడిషనల్ ఎస్‌పి తెలిపారు.

దీనిపై ఇంఛార్జి ఎస్‌పి సిహెచ్.సుధీర్‌కుమార్ రెడ్డి సూచనల మేరకు కొవ్వూరు డిఎస్‌పి విఎస్ఎన్.వర్మ పర్యవేక్షణలో నిడదవోలు సిఐ కె.వెంకటేశ్వరరావు దర్యాప్తు చేశారు. నిందితులను పట్టుకోవడంలో కొవ్వూరు సిసిఎస్ ఎస్ఐ పి.రవీంద్రబాబు, ఎస్ఐ.అప్సరి బేగ్, ఎస్ఐ కె.రామారావు, తాళ్లపూడి ఎస్ఐ కెవి. రమణ, నిడదవోలు ఎస్ఐ పి.నాగరాజులు ప్రత్యేక బృందాలుగా పనిచేశారని అదనపు ఎస్‌పి తెలిపారు. 10వ తేదీన నిందితులను అరెస్ట్ చేసి వారిలో లంకలపాల్లి చంద్రశేఖర్ వద్దనుంచి రూ.10లక్షల 50 వేల నగదు, కుసుమ వంశీ వద్ద నుంచి రూ.12లక్షల 50వేల నగదు, 110 గ్రాముల బంగారు నాణేలు, కాశీ సాయి వద్ద నుంచి రూ.12 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని అదనపు ఎస్‌పి జి.వెంకటేశ్వరరావు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న అదనపు ఎస్‌పి జి.వెంకటేశ్వరరావు, స్వాధీనం చేసుకున్న నగదు,బంగార,వెండి, అరెస్టయిన నిందితులు

ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. 210/2021, E.P. 110/2018
O.S. 38/2016

Between:
1. అనమల్ పద్మావతి
2. పెదపాటి నారాయణరావు -పిటీషనర్లు
AND
1. నారగాని అనంతలక్ష్మి (died)
2. నారగాని సత్యనారాయణ (died)
3. నారగాని రాజు -రెస్పాండెంట్లు

ఈ నెంబరు E.A. చనిపోయిన 2వ రెస్పాండెంటు (2వ JDR) అయిన నారగాని సత్యనారాయణ గార్కి 3వ రెస్పాండెంటును వారసులుగా చేర్పించమని పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున మీలో 3వ రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం ది. 15-12-2022వ తేదీకి వాయిదా వేసినారు. కావున మీలో 3వ రెస్పాండెంటు వాయిదా రోజున పై కోర్టు వారి ఎదుట ఉదయం గం|| 10.30 ని||లు లగాయతు హాజరు అయి మీకు వున్న ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

సాదె నరసింహారావు
పిటిషనర్లు తరపు అడ్వకేటు, పెద్దాపురం